# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 28 | వరంగల్ | ఆదివారం, 05 అక్టోబర్ 2025 | పేజీలు : 03




# ఫుల్ జోష్..!

## మూడు రోజుల్లో రూ.700 కోట్లు తాగేశారు

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో దసరా పండుగ మహా క్రేజ్ ఉంటుంది. ఈసారి మద్యం విక్రయాలు సరికొత్త రికార్డులు సృష్టించాయి. పండగకు తోడు గాంధీ జయంతి కారణంగా దుకాణాలకు సెలవు ప్రకటించడంతో మందుబాబులు ముందుగానే భారీగా కొనుగోళ్లు చేపట్టారు. కేవలం మూడు రోజుల్లోనే దాదాపు రూ.700 కోట్ల విలువైన మద్యం అమ్ముడైందని తెలుస్తోంది. సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 1 వరకు రాష్ట్రంలో మద్యం అమ్మకాలు అనూహ్యంగా పెరిగాయి. 29న రూ.278 కోట్లు, 30న రూ.333 కోట్ల అమ్మకాలతో పాటు అక్టోబర్ 1న కూడా రూ.86.23 కోట్ల విలువైన మద్యాన్ని వినియోగదారులు కొనుగోలు చేశారు. మొత్తంగా ఈ మూడు రోజుల్లోనే రూ.697.23 కోట్ల విక్రయాలు నమోదయ్యాయి. ఈ గణాంకాలు కేవలం డిపోల నుంచి దుకాణాలకు చేరిన సరుకుకు సంబంధించినవి మాత్రమే. దుకాణాల్లో ఇప్పటికే ఉన్న నిల్వలను కూడా కలిపితే అసలు అమ్మకాలు ఇంకా ఎక్కువ ఉండొచ్చని ఎక్సైజ్ అధికారులు భావిస్తున్నారు.



# కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..

- మాజీ మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో చేరిక



**పాలకుర్తి వాణి, దేవరుప్పుల :** పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వడ్లకొండ తార, ఓయూ జేఏసి నేత ఇప్ప పృథ్వీ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరితో పాటు దేవరుప్పుల మండలం నీర్మాల గ్రామం నుండి నీర్మాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల రవీందర్ రెడ్డి, వడ్లకొండ ప్రశాంత్, తీరుపెల్లి కొండల్ రెడ్డి, ఎడ్ల శ్రీను, మెట్టు వింసెట్ రెడ్డి, బత్తిని మల్లేశ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎర్రబెల్లి దయాకర్ రావు బిఆర్ఎస్ కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష,కార్యదర్శులు తీగల దయాకర్ గౌడ్, చింత రవి, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్, మాజీ జిసిసి చైర్మెన్ ధరావత్ గాంధీ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్ నాయక్, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య, మండల యూత్ అధ్యక్షుడు నవీన్ నాయక్ పాల్గొన్నారు.




## ప్రజావాణి రద్దు

**పాలకుర్తి వాణి, జనగామ :** జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించవలసిందిగా కలెక్టర్ కోరారు.

## ఎంపీఓగా శ్యామ్ కుమార్

- 5 ప్రభుత్వ ఉద్యోగాలతో ప్రతిభ
- గ్రూప్ 2లో 316వ ర్యాంక్



2 లో

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేద్దాం




**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలుపే ధ్యేయంగా పార్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలని బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ పిలుపునిచ్చారు. వావిలాల, కొండాపురం ఎంపీటీసీ ఏరియా పరిధిలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షులు కోల వేణు ప్రభాకర్ మంగ అంజయ్య , బాలాజీ,వెంకన్నల అధ్యక్షతన సన్నాహక సమావేశ నిర్వహణలో నాయకులు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం కలిసిగట్టుగా పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పనులను ప్రజల్లోకి విస్తృతంగ ప్రచారం చేయాలన్నారు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులే నేడు కనిపిస్తున్నాయన్నారు. ఈకార్యక్రమంలో ఐలమ్మ మార్కెట్ చైర్మన్ లావుడియా మంజుల భాస్కర్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ పిసిసి కార్యదర్శి గంగు కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య, కారు పోతుల శ్రీనివాస్ గౌడ్, పాలకుర్తి మండల పార్టీ సమన్వయకర్త ఇట్టే శ్యామ్ సుందర్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ మాజీ చిలువేరి కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ వీరమనేని యా కాంతరావు, పులి గణేష్ గౌడ్, లావుడియా భాస్కర్, మదర్ , జలగం కుమార్, గూగులోతు కిషన్ నాయక్, హరిలాల్ నాయక్, మేకల తండా కోఆర్డినేటర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుటుంబ వ్యవస్థను కాపాడేందుకు కృషి చేయాలి

**పాలకుర్తి వాణి, వరంగల్ :** కుటుంబ వ్యవస్థను పరిరక్షించాల్సిన బాధ్యత మహిళా పోలీసులు, అధికారులపై వుందని క్రైం ఏసీపీ మహిళా పోలీస్ స్టేషన్ 1 ఇన్స్ స్పెక్టర్ కు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా క్రైం ఏసీపీ శనివారం రంగం పేట లోని వరంగల్ మహిళా పోలీస్ స్టేషన్ 1 సందర్శించారు. తనిఖీల్లో భాగం స్టేషన్ సంబంధించిన రికార్డులను పరిశీలించడం తో పాటు కేసులకు సంబంధించిన సిడి ఫైల్స్ లను పరిశీలించడంతో పెండింగ్ కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో కేసులు, నిందితుల అరెస్ట్ సంబంధించిన వివరాలను స్టేషన్ ఇన్స్పెక్టర్ సూర్యప్రసాద్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం శాఖపరమైన సమస్యలపై స్టేషన్ సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ భార్య భర్తల మధ్య జరిగే గోడవలపై స్టేషన్ కు వచ్చే బాధితులకు సరైన కౌన్సిలింగ్ నిర్వహించి భార్య భర్త మధ్య సఖ్యతను కుదర్చడమే మన లక్ష్యం పనిచేయాలని, అలాగే మహిళా బాధితులకు సరైన రీతిలో న్యాయం కూడా అందించాలని ఏసీపీ తెలియజేసారు.






# రాహుల్‌కు ఎమ్మెల్యే అభినందనలు

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్ పరిధిలోని మామునూరు గ్రామానికి చెందిన గాలి విజయలక్ష్మి రవికుమార్ దంపతుల కుమారుడు గాలి రాహుల్ గ్రూప్ 1 లో అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించారు. శనివారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు.

# ఎంపీఓగా శ్యామ్ కుమార్

- **5 ప్రభుత్వ ఉద్యోగాలతో ప్రతిభ**
- **గ్రూప్ 2లో 316వ ర్యాంక్**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామానికి చెందిన నారగాని శ్యామ్ కుమార్ గౌడ్ . వరుసగా 5 ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారు.2019 డిగ్రీ పూర్తి చేసిన తరువాత ప్రభుత్వ ఉద్యోగాలకు పరీక్షలు రాశారు.గ్రూప్‌డి (రైల్వే).ఎక్సైజ్ కానిస్టేబుల్ . ప్రస్తుతం గ్రూప్4 జూనియర్ అసిస్టెంట్ (రెవెన్యూ డిపార్ట్మెంట్),గ్రూప్ 3 (సెలెక్టెడ్),గ్రూప్ 2 (ఎం.పి.ఓ) మండల్ పంచాయతీ ఆఫీసర్ గా ఎంపికయ్యారు. గ్రూప్ 2 లో 316 ర్యాంక్ సాధించారు. ఇలా తన ప్రతిభతో ఐదు ప్రభుత్వ ఉద్యోగాలను కైవసం చేసుకున్నారు. అంతేకాకుండా ఎంతోమంది యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.



# దేశంలో ఆయిల్ పామ్ హబ్‌గా తెలంగాణ రాష్ట్రం

**- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**పాలకుర్తి వాణి, ఖమ్మం :** దేశంలో ఆయిల్‌పామ్ హబ్‌గా తెలంగాణ ఉండబోతోందని, ఉమ్మడి పది జిల్లాల్లో 11 లక్షల ఎకరాలు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలం ఉందని, ఈ టార్గెట్‌ను చేరుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ తీసుకుంటోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫేడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్ల దమ్మపేట మండల పరిధిలోని లింగాలపల్లి గ్రామ సమీపంలో తెలంగాణ ఆయిల్ ఫామ్ ఫార్మర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం కోటయ్య ఆయిల్ పామ్ గార్డెన్ లో ఆయిల్ పామ్ రైతు అవగాహనా మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫేడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి హాజరయ్యారు. సభ ప్రారంభంలో జంగా రాఘవ రెడ్డి మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి పది జిల్లాలలో 11 లక్షల ఎకరాలు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ఇందుకోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసిందని పేర్కొన్నారు. ఈ సభలో ఆల పాటిని తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫార్మ్ రైతు ప్రెసిడెంట్ గా ప్రకటించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు సుమారు రెండు లక్షల 70 వేల ఎకరాలు ఆయిల్ పామ్ సాగులో ఉందని, రానున్న కాలంలో 11 లక్షల ఎకరాలు సాగు టార్గెట్ కు చేరుకునేందుకు ఈ మీటింగ్ రైతులకు ఉపయోగమని తెలిపారు.



# కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల ఎన్నికల సహాయక కేంద్రం ఏర్పాటు

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సహాయక కేంద్రంను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సహాయక కేంద్రం 24/7 పాటు పనిచేస్తుందని పేర్కొన్నారు. జడ్పిటిసి, ఎంపీటీసీ, గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అంశాలపై సహాయక కేంద్రం ఫోన్ నెంబర్ 7981975495 ను సంప్రదించాలని జిల్లా ప్రజలకు సూచించారు.

# కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులనుగెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.పాలకుర్తినియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్,పాలకుర్తినియోజకవర్గం ఝాన్సీ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరాగాని కుమారస్వామి గౌడ్, ఆదేశాల మేరకు పాలకుర్తి మండల కేంద్రంలోనిపెద్దతండ(బి)గ్రామలో గ్రామ శివారు ఎన్టీఆర్ నగర్ లో జరగబోయే ఎంపీటీసీ సర్పంచ్ స్థానిక ఎన్నికలపై సమీక్ష పార్టీ బలోపేతంపై కార్యాచరణ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపిటీసీ సర్పంచ్ టికెట్స్(బిఫామ్) ఎవరికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలుపుకై ప్రతి ఒక్కరు నడుముబిగించి బూత్ స్థాయి నుండి సైనికుని లాగా నాయకులు,కార్యకర్తలు పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు లకావత్ రవి,ముస్కు శ్రీను,మాజీ సర్పంచ్ లు,ఉపసర్పంచ్ లు ,ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు,యువజన నాయకులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,సోషల్ మీడియా కోఆర్డినెటర్లు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.

## తెలంగాణకు శ్రీరామరక్ష బీఆర్ఎస్ పార్టీ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్ అన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మేరకు జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని మల్లంపల్లి ఎంపీటీసీ క్లస్టర్ లోని హాట్యతండాలోని సమావేశం నిర్వహించారు. సందర్భంగా పసునూరి నవీన్ పాల్గొని మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఓటమిలో ప్రజల తప్పేం లేదు,కేసీఆర్ మీద ద్వేషం నింపి ప్రజల మనసు మార్చారని అన్నారు. అసమర్ధ కాంగ్రెస్ పాలనలో సబండ వర్గాలకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు ఏవైనా బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో మల్లంపల్లి ఎంపీటీసీ వస్తామల్లంపల్లి ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జి భానోత్ మహేందర్ నాయక్, రవి వర్మ, అజ్మీర వెంకన్న, శ్రీను, రవి, అశోక్, యాకు, నాగుల్ తదితరులు పాల్గొన్నారు.





## బీఆర్ఎస్ గెలిపించుకోవాలి

### మాజీ జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను గెలిపించుకోవాలని మాజీ జడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం పాలకుర్తి మండలం లో ని లక్ష్మీనారాయణ పురం,తీగారం ఎంపీటీసీ పరిధిలో బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి జెడ్పిటిసిలు ఎంపీటీసీలు విజయ భేరి మోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పుస్కూరి కళింగ రావు, జంపాల అంజయ్య,బెల్లి సోమయ్య,కటారి పాపారావు, శ్రీకాంత్ గౌడ్,కొమురయ్య, పరిశ రాములు గూడ దామోదర్,ప్రదీప్ పాల్గొన్నారు.

# పంటల సస్యరక్షణపై రైతులకు శిక్షణ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** జనగామ జిల్లా పాలకుర్తి గ్రామంలో కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో రైతులకు పత్తి ఇతర ఖరీఫ్ పంటల లో సమగ్ర సస్య రక్షణ పైన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. CIPMC, హైదరాబాద్ ఇన్చార్జి సునీత ఆద్వర్యంలో.. ఈ శిక్షణ కార్యక్రమంలో రైతులు 60 మంది వరకు పాల్గొన్నారు. సునీత, ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మాట్లాడుతూ.. CIPMC, Hyderabad రైతుల కోసం చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించి, సమగ్ర సస్య రక్షణ పై అవగాహన కల్పించారు. వ్యవసాయం లో పంట మార్పిడి, ఎర పంటలు, మిత్ర పురుగుల గురించి, విత్తన శుద్ధి ఉపయోగాలు గురించి చెప్పారు.




ప్రత్తి పంట లో గులాబీ రంగు పురుగు నివారణ కు పాటించవలసిన సమగ్ర సస్య రక్షణ చర్యలను వెంకటరెడ్డి, ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వివరించారు. ఉదయశంకర్, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మాట్లాడుతూ.. మిత్ర పురుగులు, శత్రు పురుగుల గురించి, NPSS అనే మొబైల్ యాప్ సస్య రక్షణలో ఏ విధంగా వాడాలో వివరించారు. బసవన్నప్ప, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మాట్లాడుతూ... పురుగుమందుల వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి చెప్పారు. పరశురాం సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ..రైతులు IPM పద్ధతులు తప్పని సరిగా పాటించాలని చెప్పారు. క్షేత్ర ప్రదర్శన లో భాగంగా వ్యవసాయ క్షేత్రం లో లింగకర్షక బట్టలు పెట్టి వాటి వాడకాన్నిరైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి శరత్ చంద్ర, వ్యవసాయ విస్తరణ అధికారి రాధిక, పాల్గొని రైతులకు మార్గదర్శకం చేశారు.




## జర్నలిస్ట్ సుభాష్ గౌడ్‌కు నివాళులు

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** వరంగల్ జిల్లా ఏబీఎన్ సీనియర్ జర్నలిస్ట్ నాయకపు సుభాష్ గౌడ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం హన్మకొండ బీమారం సదానందకాలనీ లోని డీవీఆర్ గార్డెన్‌లో శనివారం నిర్వహించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) జాతీయ కౌన్సిల్ మెంబెర్ అనంతుల రమేష్ గౌడ్ తదితరులుసుభాష్ గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు గౌడ్, పొగాకు అశోక్ గౌడ్, తోటకూరి రాందాస్ గౌడ్, కెంచ కుమారస్వామి, బుచ్చయ్య గౌడ్, సదానందం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, తిరుమలేష్ గౌడ్, సాంబయ్య గౌడ్, మల్లేశం గౌడ్, గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు.




## సరికొత్త ఆకారంలో వనిత టీ స్టాల్

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** జనగామకు చెందిన పోదుపు మహిళా సంఘాలు వ్యాపార రంగాల్లో దూసుకుపోతున్నారు. ఇప్పటికే అనేక వ్యాపారాల్లో రాణిస్తున్న మహిళలు.. ఇటీవల హోటల్ క్యాంటీన్ లను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. జిల్లాలోని మండల కేంద్రాల్లో కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష, ఎమ్మెల్యేలు యశస్విని రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, కడియం శ్రీహరిలు ప్రారంభించారు. అదే స్పూర్తితో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (డీఆర్డీఏ) ఆధ్వర్యంలో త్వరలోనే వనిత టీ స్టాల్ లను ఏర్పాటు చేయనున్నారు. టీ స్టాల్ క్యాంటీన్ డబ్బాలు పాలకుర్తి కి చేరాయి. మండల పరిషత్తలో ఏర్పాటు చేసిన వనిత టీ స్టాల్ చూపరులను ఆకట్టుకుంటుంది.

## నేడు కాంగ్రెస్ విస్తృత సమావేశం

### హాజరుకానున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** రఘునాథపల్లి మండలం నిడిగొండ వద్దలో ని సత్యసాయి కన్వెన్షన్‌లో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయనైనది. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిలు, కార్యకర్తలు, అనుబంధ సంఘ నాయకులు హాజరుకావాలని కోరారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341